www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 4 డిసెంబర్ 2025

వర్షానికి తడిసిన ధాన్యం రాశులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతు

దిత్వా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలువురు రైతులు రోడ్లపై భద్రపరచుకున్న ధాన్యం రాశులు తడిసిపోయాయి. తపాను ప్రభావం ఇంకా కొనసాగడంతో రైతులు ధాన్యం ఆరబెట్టుకు నేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ఉదయం కొంతసేపు వర్షాలు తెరిపించినట్లు కనిపించిన మళ్లీ ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడడంతో ఆరబెట్టిన ధాన్యాన్ని మళ్లీ పోగులు పెట్టుకోవాల్సి వచ్చింది. వర్షాలు తగ్గినప్పటికీ వాతావరణం ఇంకా వ్యవసాయానికి అనుకూలించకపోవడంతో రైతులు పండించిన పంటను అమ్ముకునే పరిస్థితి కనిపించడం లేదు. రైతులంతా ఈ తుపాను ప్రభావం వర్షాలు ఎప్పుడు తగ్గుతాయని అనుకూలిస్తుందోనని ఎదురుచూస్తున్నారు.

పంచ సూత్రాలతో వ్యవసాయం బలోపేతం

- నల్లజర్లలో 'రైతన్నా మీకోసం' సభలో సిఎం చంద్రబాబు
- అంతర పంటలు, వ్యసాయ స్టాల్స్ పరిశీలన



రైతన్నా మీకోసంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, నల్లజర్ల

వ్యవసాయాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు పంచసూత్రాలతో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. ప్రధాన పంటలు, అంతర పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి భద్రత విషయంలో రైతుల నుంచి సూచనలు, సలహాలు కోరారు.

అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వ విధానాలతో రైతులందరూ ఇబ్బందులు పడ్డారన్నారు. వైసిపి హయాంలో రెవెన్యూలో జరిగిన అవకతవకలపై దృష్టిసారిస్తున్నామన్నారు. జగన్ చేసిన ల్యాండ్ గోల్‌మాల్‌ను సరి చేసేందుకే ఎక్కువ సమయం పెడుతున్నానని తెలిపారు. గత ప్రభుత్వం వైఖరితో రాష్ట్ర మొత్తం విధ్వంసానికి గురైందన్నారు. వ్యవస్థలను సరిచేస్తూనే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తల్లికి వందన, పింఛన్ల పెంపు, స్త్రీశక్తి వంటి పథకాలను ఉదహరించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు లేకుండా చేస్తామన్నారు. విభజన, గత ప్రభుత్వ విధానాలతో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అన్నట్టుగా రాష్ట్ర పరిస్థితి మారిందన్నారు. ఆకాశాన్ని తీసుకురమ్మంటే తీసుకురాలేము గానీ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు సులభతరం చేస్తున్నామన్నారు. వృథాగా పోతున్న జలాలను వినియోగించుకునేలా నదుల అనుసంధానం కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమనే దానికి కట్టుబడి ఉన్నామన్నారు. విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో పెద్ద ఎత్తున పెట్టుబడులపై ఎంఒయులు చేసుకున్నామన్నారు. వేరే దేశాల్లో జరిగే పరిణామాల ప్రభావం ఇక్కడ రైతులపైనా పడుతుందన్నారు. ట్రంప్‌కు కోపం వచ్చింది... మన రొయ్యకు ఇబ్బందులు వచ్చాయన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలు మార్చుకోవాల్సి ఉంటుందన్నారు. వేర్వేరు పంటల సాగువల్ల ధరలు పడిపోయే పరిస్థితి ఉండదన్నారు. అంతర పంటలపై దృష్టి సారించాలన్నారు. యూనివర్శిటీల్లో చేస్తోన్న పరిశోధనలు రైతులకు అందుబాటులోకి రావాలన్నారు. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు వస్తాయన్నారు. రైతులు వినూత్నంగా ఆలోచించి సమస్యలకు పరిష్కారం వెతకాలన్నారు. అసలు సమస్యలే రాకుండా చూసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు, కలెక్టర్ కీర్తి చేకూరి, గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కొవ్వూరుకు వాహన ఫిట్‌నెస్ కేంద్రం కేటాయించండి

వాహన ఫిట్‌నెస్ కేంద్రాన్ని మళ్లీ కొవ్వూరుకే తరలించాలని నిడదవోలు నియోజకవర్గం ఆటో కార్మికులు చేసిన అభ్యర్థనను మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నల్లజర్ల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి మంత్రి దుర్గేష్ ఈ మేరకు వినతిపత్రాన్ని అందించారు. నిడదవోలు నియోజకవర్గంలో సుమారు 1700 ఆటోలు నడుస్తున్నాయన్నారు. గతంలో వాహన ఫిట్‌నెస్ కేంద్రం కొవ్వూరులో ఉండటంతో వీరికి చాలా సౌకర్యంగా ఉండేదన్నారు. ఈ కేంద్రాన్ని ఇటీవల రాజానగరం మండలం పరిధిలోని కలవచర్లకు తరలించారన్నారు. దీంతో దూరం పెరగడం వల్ల పాత ఆటోలకు వార్షిక ఫిట్‌నెస్, కొత్త ఆటోలకు రెండేళ్ల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తీసుకోవడానికి ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఫిట్‌నెస్ కేంద్రాన్ని కొవ్వూరుకు మార్చాలని ముఖ్యమంత్రిని వారు కోరారు.

రైతన్నా మీకోసం సభకు హాజరైన రైతులు, టిడిపి నాయకులు

నూతన వరివంగడాల స్టాల్‌ను పరిశీలిస్తూ...

కొబ్బరి పీచుతో చేసిన వస్తువులను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

టెట్ నుంచి మినహాయించాలి

యుటిఎఫ్ డిమాండ్

మండల కౌన్సిల్‌లో పాల్గొన్న ఎంఎల్‌సి గోపిమూర్తి తదితరులు

ప్రజాశక్తి - రాజోలు

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయించాలని యుటిఎఫ్ రాజోలు మండల కౌన్సిల్ డిమాండ్ చేసింది. రాజోలు జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో ఆ సంఘం మండల కౌన్సిల్ మండల అధ్యక్షుడు కె. రాజబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులు గా తూర్పు, ఉభయగోదావరి జిల్లాల ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి, మాజి ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురూ మాట్లాడుతూ 2010 కంటే ముందు ఉపాధ్యాయులుగా నియామకం పొందినవారు తప్పకుండా టెట్ అర్హత కావాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. 2010 కంటే ముందు అందరూ డిఎస్‌సి ద్వారా నియామకం పొందారని వివరించారు. ప్రతియేటా పాఠశాల విద్యాశాఖ నిర్వహించే శిక్షణ తరగతులకు హాజరవుతున్నారని తెలిపారు. 12, 18, 24 ఏళ్ల స్కేళ్ల కోసం ఇఒ, జిఒ పరీక్షలు రాస్తున్నామని పేర్కొన్నారు. టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. టెట్ ప్రవేశ పెట్టకముందు నుంచే 2, 3 దశాబ్దాలుగా విజయ వంతంగా ఉపాధ్యాయులు సర్వీసు అందిస్తున్నారు. కాబట్టి మినహా యింపు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఆవరణలో ఉన్న మోడల్ ప్రైమరీ పాఠశాలలను విడదీసి 5 తరగతులకు ఐదు తరగతి గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్‌తో పాటు 20 మంది కంటే ఎక్కువ విద్యార్థులు న్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని కోరారు. ప్రీ ప్రైమరీ తరగతులు బోధించేందుకు రెగ్యులర్ టీచర్లనే నియమిం చాలని అన్నారు. తగినంత ఉపాధ్యాయులు లేకపోతే అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించే ఏర్పాటు చేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. 12వ పిఆర్‌సి కమిషన్‌ను పునరుద్ధరించి 29 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలన్నిటిలో ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. జెడ్‌పి ఉపాధ్యాయులకు జెఎల్ ఉద్యోగోన్నతులు కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డుల సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలని తదితర తీర్మానాలను ఆమోదించింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, జిల్లా కార్యదర్శులు అడబాల కాశీవిశ్వేశ్వర రావు, కె.శకుంతల, ఎంఇఒలు నల్లి మనోహరం, టిఎస్‌కెడి.ప్రసాదరావు, నాయకులు ఉండవల్లి శ్రీనివాస్, బేతినీడి శ్రీనివాస్, ఎస్.విశ్వనాథ్, హెచ్.కేశవ రావు, జివి.రమణ, మురుగేశ్వరరావు, జిడ్డి సుబ్బ రాజు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

56 పశువుల షెడ్ల మంజూరు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఉపాధి హామీ చట్టంలో భాగంగా రామచంద్రపురం మండలానికి 56 పశువుల షెడ్లు మంజూరయ్యాయని ఎంపిపి అంబటి భవాని తెలిపారు. ఉపాధి హామీ అధికారులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పశువుల షెడ్ల కోసం రూ 1.04 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వివరించారు. గత ఏడాది మండలంలో 56 షెడ్లు నిర్మించామన్నారు. ఈ ఏడాది మంజూరైన వాటిని త్వరగా నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణం పూర్తయిన వాటికి వెంటనే బిల్ ఇవ్వడం జరుగుతుంది అని అధికారులు తెలిపారు. సమావేశానికి మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి నాయకులు కంచుమర్తి బాబూరావు, ఎంపిడిఒ పద్మజ్యోతి, ఎపిఒ కాలా గణపతి, జెఇ ఈశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

రాజరత్న కిట్స్ కళాశాల, రామచంద్రపురం

'రాజరత్న కిట్స్'లో సైబర్ సెక్యూరిటీపై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో గల శ్రీ రాజరత్న కిట్స్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ కోర్స్‌పై ఉచిత శిక్షణ ఇస్తున్నామని కళాశాల డైరెక్టర్ ఎం. పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజరత్న హెల్త్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆర్థిక సాయంతో రూరల్ ఎంప్లాయిమెంట్ హబ్ ద్వారా గోదావరి జిల్లాలోని యువతకు సైబర్ సెక్యూరిటీ కోర్సులో 15 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని ఆయన వివరించారు. దీనికి వేదిక అంబకపల్లి అగ్రహారంలోని రాజరత్న కిట్స్ కళాశాల క్యాంపస్ అని, వారంలో రెండు రోజులు ఆన్లైన్ క్లాసులు ఉంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఇంజినీరింగ్ చదివిన వారు అర్హులని వివరించారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు ఎంఎస్‌సిలో ఉద్యోగాలకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కోర్స్ మెటీరియల్ ను సైబర్ సెక్యూరిటీ జెఎన్‌టియు కాకినాడ డైరెక్టర్ ఎం.శ్రీకాంత్ అందజేస్తారని వివరించారు. మొదటి బ్యాచ్ 30 మందికి అవకాశం కల్పించామని, డిసెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 990851 1257 ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు.

కార్టూ'నిజం'



విత్తన విక్రయ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మామిడికుదురు

సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు

మామిడికుదురు సొసైటీ కార్యాలయంలో రబీ సీజన్‌కి సబ్సిడీపై వరి విత్తనాల విక్రయ కేంద్రాన్ని నగరం సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాసరావు బుధవారం పంపిణీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్న రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మాడికుదురు గ్రామ పంచాయతీ వద్ద వ్యవసాయశాఖ అధికారి ఎన్‌వివి సత్యనారాయణ ఏర్పాటుచేసిన టెలివిజన్‌లో రైతులు వీక్షించి, అవగాహన పెంచుకున్నారు. తదుపరి ప్రకృతి వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన బీజామతంతో విత్తన శుద్ధి చేసే విధానం గురించి, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన బియ్యం శాంపిల్స్, భూసారాన్ని పెంచే 15 రకాల విత్తనాలను ప్రదర్శన తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వర్థినేని రాము సొసైటీ పర్సన్ మట్టా సత్తిబాబు, సొసైటీ సిఇఒ అడబాల పెద్దిరాజు, ప్రకృతి వ్యవసాయం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.శ్రీనివాస్, విఎఒ బొక్కా శ్రీరామ చంద్రశేఖర్, సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మండపేట విలీనంపై హర్షం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

సిఎం, డిప్యూటీ సిఎం, ఎంఎల్ఎ చిత్రపటాలకు క్షీరాభిషేకం

మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడం పట్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సిబ్బంది బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. మండపేట నియోజక వర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసేందుకు ఎంఎల్ఎ వేగుళ్ల ఎన్నికల హామీకి కట్టుబడి పనిచేసి విజయం సాధించడం పట్ల ఆయనకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ చట్టం ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - రావులపాలెం

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తనయుడు యువ నాయకులు బండారు సంజీవ్ అన్నారు. బుధవారం దేవరపల్లి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో సంజీవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ, ఖరీఫ్, రబీ వరుసగా మూడు పంట కాలాలను పరిగణనలోకి తీసుకుని పెట్టుబడి, దిగుబడులు, లాభనష్టాల అంచనాకు వ్యవసాయ అధికారులు రానున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం, పిఎం కిసాన్ పథకం కలిపి రెండు విడతల్లో రైతులు ఖాతాల్లో రూ.14వేలను జమ చేసిందన్నారు. త్వరలో మూడో విడతలో మిగిలిన రూ.6వేలను జమ చేస్తుందన్నారు. కోనసీమలో, మన నియోజకవర్గంలో వరి, అరటి కొబ్బరి ప్రధాన పంటలుగా ఉన్నాయన్నారు. వాటికి అనుబంధంగా స్మాల్ స్కేల్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం రాయతీలు ఇస్తుందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. రైతులు ప్రధానంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకొని ఆ దిశగా కృషి చేయాలన్నారు. స్థానిక నాయకులు రహదారుల అభివృద్ధి కోసం అడిగారని ఈ అంశాన్ని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళతానన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి ప్రసాద్, కేతా శ్రీను,పెచ్చేటి చిన్నారావు, కాసా విజయసాగర్ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో పాల్గొన్న యువనేత సంజీవ్

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన సమస్యలపై స్పందించిన ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సంబంధిత శాఖాధికారులు వచ్చే మండల సమావేశానికి స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని, పరిష్కరించాల్సిన అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కుసుమ వనజ కుమారి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. విద్యుత్ సమస్యల పై గ్రామాల నుంచి ఏ విధమైన ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు తమ తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురా వచ్చని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. కసిరెడ్డి అంజిబాబు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు ఏ విధమైన సమాచారం ఇవ్వక అధికారులు ప్రోటో కాల్ విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. సర్వ సభ్య సమావేశా నికి అధికారులు రాకుండా వారి సహాయకులను పంపిస్తున్న తీరు పట్ల ఎంఎల్ఎ ఆగ్రహం వ్యక్తం చేశారు ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భవాని, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సిహెచ్.గున్నేపల్లి పంచాయతీ సర్పంచ్ గొలకోటి దొరబాబు అన్నారు. సిహెచ్.గున్నేపల్లి పంచాయతీ పరిధిలో బుధవారం వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలని సూచించారు. అకార్యక్రమంలో యాళ్ల ఉదయ్, పాము హేమ కుమారి, గోలకోటి భాస్కర్, తాతాజీ, కాశీ, సఖిలే వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ ఇందుమతి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ప్రముఖులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: ఈదరపల్లి హరి మనోవికాస కేంద్రం లో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులతో కలిసి హరి మనోవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.రాజశేఖర్ కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ వికలాంగుల వివక్ష అసమానతలు చూపించకూడదని, ఈ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని, అందరితో సమానంగా వారిని గౌరవించాలన్నారు. వికలాంగ చిన్నారులకు మొదటి నుండే వాళ్లకి కావలసినవి అందిస్తే వాళ్లు కూడా అందరితో సమానంగా ఎదుగుతారని, అటువంటి వాతావరణం మనం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పి.ఆనంద్, పి.లోకేష్, వి.బాబి, వి.విజయ్, ఆనంద్, కె.ఆనంద్, బి.రత్న కుమారి, ఆర్.శాంత్ కుమార్, తల్లిదండ్రులు, దాతలు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే రామచంద్రపురంలో వికలాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ద్వారా సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాగాపు అమ్మిరాజు, విఆర్‌ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపూజీ, కంచుమర్తి బాబురావు, ఉండవల్లి శివ, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలని రాజోలు కోర్టు ప్యానల్ లాయర్ జె. హెచ్. సాగర్ అన్నారు. వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని రాజోలు దొరగారి తోట భవిత కేంద్రం వద్ద న్యాయ అవగాహనాసదస్సు నిర్వహించారు. న్యాయవాది సాగర్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జి. విజయభాస్కర్‌రావు, బి.సుబ్బలక్ష్మి, డి.అనిత పాల్గొన్నారు. **రావులపాలెం:** వికలాంగుల దినోత్సవాన్ని భవిత పాఠశాలలో నిర్వహించారు. కాశీ అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు రగ్గులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.సుబ్రహ్మణ్యం, ఎంఇఒ బైర్రాజు శ్రీనివాసరాజు, నందం వీరవెంకట సత్యనారాయణ తదితరుల పాల్గొన్నారు. **కొత్తపేట:** మండలం భవిత కేంద్రం గౌతమీనగర్ నందు జరిగిన కార్యక్రమంలో డిఇఒ షేక్ సలీం బాషా, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ పిఎస్.నరేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రావలసిన రాయితీల ఎవరికైనా సదరం సర్టిఫికెట్లు లేకపోయి నట్లయితే తమ దష్టికి తీసుకు రావాలన్నారు.

ఈదరపల్లి కేంద్రంలో వికలాంగుల దినోత్సవం

కార్యక్రమం నందు జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ, మండల విద్యాశాఖా ధికారి మట్టపర్తి హరిప్రసాద్, లీలావతి, స్కూల్ హెచ్ఎం సుభాష్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక భవిత పాఠశాల నందు బుధవారం వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ఎజిపి కాశి సిద్ధార్థ కుమార్, ఎస్ఐ డి.జ్వాలా సాగర్ భవిత పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే నగర పంచాయతీ కార్యాలయం నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వికలాంగ దినోత్సవంలో కమిషనర్ రవి వర్మ పాల్గొని పలువురు వికలాంగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం ఎస్.భాస్కర్, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసిపి వికలాంగుల జిల్లా అధ్యక్షుడు కాశి వెంకటరమణ ఆధ్వర్యంలో భవిత సెంటర్లో విక్షలాంగ విద్యార్థుల సమక్షంలో నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో కాశి వాసు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధి పనులు వేగవంతం

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

జిల్లా వ్యాప్తంగా రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో నాబార్డు, ప్రణాళిక నిధులతో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆర్అండ్ బి ఇంజినీర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారుల భవనాల శాఖ పరిధిలో వివిధ రహదారుల మరమ్మతు పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు భవనాల శాఖ సుమారు 23 రహదారి అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు.ఈ పనులు పూర్తి చేసేందుకు గడువులు విధించామన్నారు. టెండర్ దశలో ఉన్న పనులు, నిధులు మంజూరు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రహదారి నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాలను పరిశీలించారు. రోడ్డు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాల పాటించం ముఖ్యమని అన్నారు. రోడ్డు నిర్మాణంలో నిర్దేశిత ప్రమాణంలో నాణ్యమైన మెటీరియల్ తప్పనిసరిగా వాడాలని సూచించారు టెండర్ లో నిర్దేశించిన ప్రకారం డిజైన్, థర్డ్ పార్టీ ఆడిట్‌ల ద్వారా నాణ్యతా పరీక్షలు నిర్వహించాలన్నారు కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని అన్నారు. నాణ్యతలో లోపాలు గమనిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాల పాటించడం ద్వారా జిల్లా వ్యాప్తంగా రోడ్లను సురక్షిత ప్రయాణాలకు అనువుగా తీర్చి దిద్దాలన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, డివిజనల్, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

ముమ్మిడివరం : రైతులు సాగులో భూసార పరీక్షలను తప్పనిసరి కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలోని వ్యవసాయ పరీక్షల ల్యాబ్ ను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా అనువైన వంగడాలను ప్రోత్సాహించడమే కాకుండా, సాంకేతిక నిపుణుల సలహాలు పాటించాలన్నారు. స్వయంగా అగ్రి టెస్ట్ ల్యాబ్ ను సందర్శించి భూసార పరీక్షలు జరిగే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో అగ్రి టెస్ట్ ల్యాబ్ శాస్త్రవేత్తలు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సంక్షిప్త వార్తలు

నేరాలు ఘోరాలు

5 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని ఇర్రిపాక వద్ద బుధవారం విజిలెన్స్ అధికారులు 5 టన్నుల పిడిఎస్ రైస్‌ను పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ జిఎంఎం.కృష్ణ వెల్లడించారు. పిడిఎస్ రైస్ వ్యాన్ ప్రత్తిపాడు నుంచి మామిడాడ వైపుకు వెళ్తుందని విజిలెన్స్ సిఐ టి.గోపాలకష్ణకు వచ్చిన సమాచారంతో ఆ వాహనాన్ని ఇర్రిపాక వద్ద నిలుపుదల చేసి పరిశీలించారన్నారు. ప్రభుత్వ చౌక దుకాణ బియ్యంగా నిర్ధారించడంతో బియ్యం యజమాని తేజ, వ్యాన్ ఓనర్ గనిశెట్టి రాజు, డ్రైవర్ కోరుకొండ అచ్యుతరావుపై 6 ఎ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. బియ్యాన్ని ఎంఎల్ స్టాక్ పాయింట్ కు తరలించి, వాహనాన్ని సీజ్ చేసి పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎఒ రెడ్ల శ్రీరామ్ పాల్గొన్నారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో అసభ్య ఫొటోలపై కేసు

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫేక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి ఒక విద్యార్థిని వ్యక్తిగత ఫోటోలు పెట్టడంపై కోరంగి పోలీసులు కేసు నమోదు చేశారు. కోరంగి ఎస్ఐ. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు కాకినాడలో నర్సింగ్ చదువుతున్న విద్యార్థిని వ్యక్తిగత ఫోటోలను ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంస్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి అందులో పోస్ట్ చేశాడు. స్నేహితుల ద్వారా తెలుసుకున్న విద్యార్థిని ఇన్స్టాగ్రామ్ అకౌంట్‌లో వివరాలు ఆరా తీయగా పాత కోరంగికి చెందిన భార్యాభర్తలు ఆమె వ్యక్తిగత విషయాలు తెలిపారని ఆ వ్యక్తి తెలిపాడు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సత్యనారాయణ విలేకరులకు తెలిపారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం దళిత చిన్న పేటలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. నిరాశ్రయులైన తమ్మి రాము కుటుంబ సభ్యులను మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి బుధవారం పరామర్శించారు. అనంతరం అగ్నికి ఆహుతైన ఇల్లును పరిశీలించి బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ.10 వేల సాహాయాన్ని అందజేశారు. చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. వైసిపి తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరంజ్యోతి వర్థంతి సభ

ప్రజాశక్తి - ఆలమూరు

బడుగువానిలంక గ్రామంలో గుర్రాల పరంజ్యోతి 20వ వర్ధంతి అఖిల భారత రైతు కూలీ సంఘం గ్రామ అధ్యక్షులు రంప జాన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జనుపెళ్ళ సత్తిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముం దుగా పరంజ్యోతి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించి, మౌనం పాటించి సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ఇందుపల్లి విద్యార్థులకు తృతీయ స్థానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ భవనంలో ధీరుభాయి అంబానీ క్విజ్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలో అమలాపురం మండలం ఇందుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తతీయ స్థానం సాధించారు. వీరిని పలువురు అభినందించారు.

పాత్రికేయుడు రెడ్డి బాబుకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

హదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పలగుప్తం మండలం సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబును బహుజన సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరు మోహన్ బాబు, సరిపల్లి సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు బుధవారం పరామర్శించారు. ఆయన తొందరగా కోలుకోవాలన్నార. ఆయనకు నాయకులు ధైర్యం చెప్పారు. వీరి వెంట జల్లి రామ దుర్గాప్రసాద్, సవరపు మీరా సాహెబ్ తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ టీచర్ మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం సెక్టార్ ఎన్.కొత్తపల్లి పంచాయతీ రాఘవులపేట అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ గా పని చేస్తున్న భీమనపల్లి పంచాయతీ సింగరాయపాలెంకు చెందిన బొంతు భారతి (42) మంగళవారం గుండెపోటుతో ఆకస్మిక మతి చెందింది. ఆమెకు భర్త, ఇరువురు కుమారులు ఉన్నారు. ఆ కుటుంబాన్ని సిఐటియు నాయకురాలు పి.బేబీ గంగా రత్నం, అంగన్ వాడీ టీచర్ లు కార్యకర్తలు గ్రామస్తులు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

రాజోలు : మంగళవారం రాత్రి తాటిపాక గ్రామంలో ఒక రేషన్ డీలర్ సుమారు రెండు టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా రాజోలు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పట్టుకుని రాజోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే ఇప్పటివరకూ దీనిపై ఏవిధమైన కేసు నమోదు కాలేదు. పోలీసు, రెవిన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల కేసులు నీరు మారుతున్నాయి. దీనిపై పోలీసులను వివరణ కోరగా డ్రైవర్ వ్యాన్ వదిలి పరారీలో ఉన్నాడని బియ్యం వ్యాన్ స్వాధీనం చేసుకున్నామని కేసు నమోదు చేసి సివిల్ సప్లైస్ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన సతీష్

ఉప్పలగుప్తం : మాజీ సిఎం వైఎస్.జగన్‌ను బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విలసవిల్లి వైసిపి గ్రామ అధ్యక్షుడు సలాది సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసిపి కార్యకర్తలపై చేస్తున్న కక్ష సాధింపు చర్యలను జగన్‌కు వివరించానన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయాలని జగన్ సూచించినట్టు సతీష్ తెలిపారు.

సాగులో ఆధునిక పద్ధతులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - రామచంద్రపురం

వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చ డమే ప్రభుత్వ ధ్యేయమని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రకృతి సేద్యాన్ని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. బుధవారం కందులపాలెంలో జరిగిన రైతన్నా..మీకోసం కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని ప్రసంగించారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను వల్ల నియోజవర్గంలో 31,500 రైతులకు గాను రూ.31.85 కోట్ల మేర నష్టం వాటిలినట్లు ప్రభుత్వానికి నివేదిక అందజేశా మన్నారు. ధాన్యం కొనుగోలుకు రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి 4 నుంచి 24 గంటలలోపు రైతుల అకౌంట్లో సొమ్ము చెల్లించేందుకు ఏర్పాట్లు చేశమ న్నారు. కార్యక్రమంలోఎఎంసి ఛైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, ఎసిఎస్ ఛైర్మన్ వైట్ల శ్రీనివాసరావు, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, సర్పంచ్ పెంకె కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

'రైతన్నా మీకోసం'పై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

మండల పరిధి 18 గ్రామాలలో రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమం పై ప్రత్యేక అవగాహ నా సదస్సులు నిర్వహించారు. ఇందులో భాగంగా జొన్నాడ రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి బి.మీనా హాజరై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో సర్పంచ్ కట్టా శ్రీనివాస్, తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి దుర్గాప్రసాద్, నామాల సూరిబాబు, సొసైటీ ఛైర్మన్ మేడపాటి రామారెడ్డి, తాడి రామచంద్రారెడ్డి, సత్తి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మండలంలోని కుందూరు గ్రామంలో రైతన్నా మీకోసం కార్యాచరణ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల సమన్వయంతో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ ఎ. సద్గురుమూర్తి మాట్లాడుతూ రైతులు డిమాండ్ ఆధారిత వరి రకాలు, ఇతర పంటలు పండించేలా, పండించే పంటలకు విలువ జోడించి మార్కెట్లో అమ్ముకునేలా సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుందూరు సొసైటీ ఛైర్మన్ జెవి. రమణ, కూటమి నాయకులు మేడిశెట్టి బాబి, విఎఎ రేవతి, పశుసంవర్ధక సహాయకులు కళ్యాణి తదితరుల పాల్గొన్నారు. మండలంలోని 22 కేంద్రాల్లోనూ రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించినట్లు ఎఒ వివరించారు.

వెంకన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

అంతర్వేదిలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

సఖినేటిపల్లి: అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణరావు, కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఎసి ప్రసాద్, సిబ్బంది విజయ సారథి, రెవెన్యూ , పోలీస్, కోర్టు అధికారులు పాల్గొన్నారు.

కోటిపల్లి సోమేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.29 లక్షల

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కోటిపల్లి సోమేశ్వర స్వామి ఆలయ హుండీలను బుధవారం లెక్కించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి హుండీల ద్వారా, టిక్కెట్ల ద్వారా రూ. 3.29 లక్షల ఆదాయం సమకూరినట్లు ఇఒ భీమశంకరం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ సిబ్బంది గ్రామ ప్రముఖులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామికి రూ 9.87లక్షల ఆదాయం

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం హుండీల ద్వారా రూ 9.87 లక్షల ఆదాయం సమకురినట్లు ఆలయ ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, సహాయ కమిషనర్, ఇఒ వి.సత్యనారాయణ తెలిపారు. అంతర్వేది అసిస్టెంట్ కమిషనర్ యంకెటియన్‌వి.ప్రసాద్, తనిఖీ అధికారి రామలింగేశ్వర రావు సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు. అన్నదాన హుండీ ద్వారా రూ.8 వేలు, 5 విదేశీ కరెన్సీనోట్లు వచ్చినట్లు తెలిపారు. హుండీ ఆదాయం సొమ్మును దేవస్థానం ఖాతాకు జమచేస్తున్నట్లు తెలిపారు.

స్టీల్ కంచాల పంపిణీ

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక దీప్తి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా విద్యార్థులు బుధవారం అనాథ ఆశ్రమాల్లో స్టీల్ కంచాలు పంపిణీ చేశారని కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ తెలిపారు రాజోలు వికాస కేంద్రంలో 15, మొగలి కుదురు శ్రీ సత్యసాయి అనాథ ఆశ్రమంలో 10 స్టీల్ కంచాలు అందజేశారన్నారు ఈ సందర్భంగా వికాస కేంద్రం ఆర్గనైజర్ ఎం.లక్ష్మి, ఎన్.విజయనిర్మల, సత్యసాయి సేవా కేంద్రం సిబ్బంది విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్స్ వి.నాగరాజు, పి, సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.జ

వన సమారాధన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో బుధవారం మాలల వన సమారాధన విజయవంతానికి పిలుపునిస్తూ ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా మాట్లాడుతూ ఈనెల 13న బట్లవల్లి వై జంక్షన్ బైపాస్ హైవే పక్కన ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా నాయకులు ఇసుక పట్ల రఘుబాబు, ప్రధాన కార్యదర్శి జంగం బాబురావు, కన్వీనర్ డిబి లోక్, ఛైర్మన్ ఆహ్వాన కమిటీ నాతి కుమార్ రాజా, రాష్ట్ర మాలమహానాడు నాయకులు నల్ల చిన్నరావు, మండల అధ్యక్షుడు తాళ్ల సుభిరాజు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** అమలాపురంలో ఈ నెల 13న నిర్వహించే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలని కొత్తపేట నియోజకవర్గ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం రావులపాలెం ఇందిరా కాలనీ కమ్యూనిటీ భవనంలో డివిజన్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు పాలంగి రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు తదితరులు నియోజకవర్గంలోని కొత్తపేట, రావుల పాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లోని అన్ని గ్రామాల ఎస్‌సి నాయకులతో చర్చించారు.

తెలుగునాడు స్టేట్ అడిషనల్ సెక్రటరీగా రవీంద్ర

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రానికి చెందిన బొబ్బా వెంకట రవీంద్ర తెలుగునాడు స్టేట్ విద్యుత్ శాఖ ఉద్యోగుల యూనియన్ డిస్కమ్ సెక్రటరీ నుంచి ఆడిషనల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం రవీంద్ర రంపచోడవరం విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలమూరు విచ్చేసిన ఆయన విలేకరులకు వివరాలను వెల్లడించారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కాలా జయరాజు, నేతలు రామానుజుల శేషయ్య, ఈదల నల్లబాబు, ఒంటిపల్లి సతీష్, మానే పల్లి శ్రీను, వెస్సా సుబ్బారావు, తదితరులు రవీంద్రకు అభినందనలు తెలియజేశారు.

పొడగట్లపల్లి అంగన్‌వాడీలోని సీమంతం వేడుకల్లో పాల్గొన్న ఎంపిడిఒ

పొడగట్లపల్లి పంచాయతీలో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి -రావులపాలెం

మండల అభివృద్ధి అధికారి సిహెచ్.సుబ్రహ్మణ్యం పొడగట్లపల్లి లో ఆకస్మికంగా పర్యటించారు. బుధవారం ఎంపిడిఒ మండలపరిధి పొడగట్లపల్లిలో పర్యటించి లక్ష్మీ పాలెంలో రోడ్డు చెంత చెత్తను తొలగించాలని కార్యదర్శి టి.శుభాకర్‌కు ఆదేశాలిచ్చారు. అనంతరం 191 నెంబర్ అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతాల వేడుకలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పాల్గొని గర్భిణులకు పండ్లు, స్వీట్లతో పాటు సీమంత కిట్టు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, మండల పరిషత్, పంచాయతీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

త్వరలో డిసిసి అధ్యక్షుడి ప్రకటన

ప్రజాశక్తి - అంబాజీపేట

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని త్వరలో డిసిసి అధ్యక్షుడిని ప్రకటించి, పార్టీని బలోపేతం చేస్తామని ఎఐసిసి పరిశీలకులు అఖిలేష్ శుక్ల వెల్లడించారు. అంబాజీపేటలోని శాలివాహన భవనంలో ఎఐసిసి. ఎస్‌సి సెల్ కో కన్వీనర్ జంగా గౌతమ్ అధ్యక్షతన బుధవారం పి.గన్నవరం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొండేటి చిట్టిబాబు రాజీనామాతో డిసిసి అధ్యక్ష ఎంపిక కోసం కార్యకర్తల అభిప్రాయం తీసుకునేందుకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశామని వెల్లడించారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా నూతన జిల్లా అధ్యక్షుల ఎంపిక జరుగుతుందన్నారు. సమావేశంలో మల్లిపూడి రాంబాబు, అరిగెల అరుణ, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసరావు, కామన ప్రభాకరరావు, ముసిణి రామకృష్ణారావు, మాచవరపు శ్రీమన్నారాయణ, యార్లగడ్డ రవీంద్ర, ములపర్తి మోహనరావు,నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి, మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ 377 ద్వారా లోకసభలో కోరారు. జిల్లా యువత ఆకాంక్షలకు మద్దతుగా, నైపుణ్యాభివృద్ధి సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించారు.కోనసీమ జిల్లా యువత డిజిటల్ సేవలు, అధునాతన తయారీ, హాస్పిటాలిటీ, కొత్త సాంకేతికతలు వంటి రంగాలలో, ప్రస్తుత పరిశ్రమలకు అవసరమైన కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నా రన్నారు. అయితే జిల్లా స్థాయిలో అందుకు తగిన శిక్షణా కేంద్రాల్లేక చాలా మంది విద్యార్థులు సుదూర ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వస్తోందన్నారు. సుదూర ప్రాంతాలు వెళ్లలేని యువత నైపుణ్యాభివృద్ధి అవకా శాలను పూర్తిగా వదులుకోవలసి వస్తోందని ఆయన అన్నారు.ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, జిల్లాలో నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా యువతకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ హరీష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి రూ.లక్ష సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలం లోని వెల్ల గ్రామంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ టిడిపి నాయకులు అన్యం జానకి రామయ్య అకాల మరణం పట్ల కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన సంతాప సభలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని మాట్లాడుతూ జానకి రామయ్య పార్టీకి అంకితభావంతో సేవలు అందించారన్నారు. మంత్రి వ్యక్తిగత నిధుల నుంచి జానకి రామయ్య కుటుంబానికి రూ.లక్ష సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ , టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, బిసి సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావు, కంచు మర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, విత్తనాల వెంకటరమణ, ఆకుల సతీష్, సొసైటీ అధ్యక్షులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని జెసి టి.నిషాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫ రాల అధికారి ఎ.ఉదయభాస్కర్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల శాఖ పి.శ్రీనివాస్, తూనికలు కొలతలు శాఖ కంట్రోలర్ విశ్వేశ్వరరావు, మార్కెటింగ్ ఎడి విశాలాక్షి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి - అమలాపురం

ఇటీవల కాకినాడలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెటిల్ బ్యాడ్మింటన్ లో అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని మేడిచర్ల రిత్విక రజత పతకాన్ని సాధించింది. 6వ వార్డు కౌన్సిలర్ పిండి అమరావతి, జనసేన నాయకులు పిండి రాజా, సమగ్ర శిక్ష ఎఎంఒ ఎంఎకె భీమారావు తదితరులు విద్యార్థిని అభినందించారు.

CHANGE OF NAME

I, **Maddila Mariyamma, W/o. Venkateswara Rao,** residing of D.No. 5-123, Ramachandrapuram Village, Seethanagaram Mandal, East Godavari District, I have changed my name from **MADDIVI MARIYAMMA (Old Name)** to **MADDILA MARIYAMMA (New Name)** hence after called as **MADDILA MARIYAMMA** for all purposes.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : పెద్దాపురం
O.S.No.22/2008, E.P.No.40/2019, E.A.1/2020, E.A.135/2023

Between:
కిలారి ముఖర్జి (died), **వగైరా**
...పిటీషనర్లు / డిక్రీహోల్డర్స్
మరియు
1. పసుమర్తి వీరవెంకట రమేష్‌బాబు (died), **వగైరాలు**
...రెస్పాండెంట్లు / జడ్జిమెంట్ డెట్టార్లు / ప్రపోజడ్ వారసులు

R_3 : పసుమర్తి సునీత, W/o. లేటు సతీష్‌బాబు, గృహిణి,డోర్.నెం1-11, గండేపల్లి, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

R_4 : పసుమర్తి వీరవెంకట శశాంక్, S/o. లేటు సతీష్‌బాబు, వయస్సు 15 సం౹౹లు, స్టూడెంట్, గండేపల్లి, R4 మైనర్ అయినందున R3 తల్లి నేచరల్ గార్డియన్, పసుమర్తి సునీత, W/o. లేటు సతీష్‌బాబు, డోర్.నెం.1-11, గండేపల్లి, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

పైన తెలిపిన ఎగ్జిక్యుటివ్ పిటీషన్ E.A.No.135/2023 లో మీరు R3 మరియు R4 అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినసూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై పిటీషన్ **ది. 17-12-2025** తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10.30 ని౹౹లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పైన తెలిపిన పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.88/2025 I.A.No.603/2025

Between:-
Dangeti Srinivasa Rao **...Plaintiff**
And
Satyam Srinivas S/o. Satyam Satyanarayana, Hindu, Age.52 years, Resident of D.No.4-59/1, Pathuri Street, Diwancheravu, Rajahmundry JCJ. **...Defendant**

పై నంబరు దావాలో డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు.కావున **ది.03-12-2025 సం౹౹రం** తేదీ **ఉదయం10.30ని౹౹లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
B.S.శ్రీనివాస్
రాజమండ్రి అడ్వకేట్
ది.25-11-2025 రాజమండ్రి

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, ANAPARTHI
O.S.No.37/2025

Between:-
Canara Bank,(Previously Syndicate Bank) Anaparthi Branch, Anaparthi Rep by it Branch Manager & its Authorized Officer **...Plaintiff**
And
Patri Thaneswara Rao and Other's **...Defendants**

D1. Patri Thaneswara Rao, S/o. Chinna Rao, Business, D.No. 8-221, Mallayyapeta,Katheru-533105, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.19-12-2025సం౹౹రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం౹౹ 10.30 ని౹౹లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేగుళ్ళ వెంకట రమణ మూర్తి
అడ్వకేట్, కాకినాడ
సెల్.9866033899

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S.No.8/2024

Between :
Sidda Latchannadora ...Plaintiff
మరియు
Sidda Ramadevi and Others ...Defendants

To ప్రతివాది నెం.:11
కోన గంగాఈశ్వర్, S/o. సూర్యనారాయణ, హిందూ, వయసు 38 సం౹౹లు, వ్యవసాయం, గవర్నమెంట్ ఎలిమెంట్రీ స్కూల్ దగ్గర, కొమ్మనా పల్లి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా, తుని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి.

వాది గారు మీ మీద దాఖలు చేసుకున్న పై నెంబరు గల దావాలో మీరు 11వ ప్రతివాది అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిచినసూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయున్నందున పై కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నంబరు గల దావా **ది. 19-12-2025 వ తేదీన** వాయిదా అయి వున్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10.30 ని౹౹లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావాలో మీకు ఏమైన ఆక్షేపణలు ఉంటే తెలియజేయవలెను. లేనిచో పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడును.

(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు)
పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.02-12-2025 పిఠాపురం. సెల్: 9848006149

NOTICE
IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
Civil Revision Petition
CRP No. 1963 of 2022 in I.A.No.193/2021 in I.A.No.661 of 2017 in O.S.No.40/2017
(ON THE FILE OF IX ADDITIONAL DISTRICT JUDGE COURT, WEST GODAVARI DISTRICT AT KOVVUR)

Between:-
Bommareddi Veera Sudheer Reddy S/o Guneswara Rao @Guneswara Reddy, Aged about 43 years, Cultivation, R/o D.No.3-114, Main Road, Gopalapuram Village, Goppalapuram Mandal, West Godavari District
...Petitioner/ Petitioner in
I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017
And
Nallamilli Subba Reddy S/o Late Venkata Reddy, Aged about 44 years, Business in Construction Work, R/o Lorven Heights, Flat No.502, Gopal Nagar Puntha Road, Narayanapuram, Rajama hendravaram, East Godavari District **...Respondent/ Respondent**
I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017

It is hereby informed that in the above-mentioned Civil Revision Petition, on dt. 01.12.2025, the Hon'ble High Court of Andhra Pradesh ordered notice against the Respondent herein for Hearing on **dt. 15.12.2025.** Hence on dt. **15.12.2025,** either yourself or the Counsel engaged by you shall appear before the Hon'ble Court at **10:30 A.M.,** failing which you will be set exparte.

ILAPAKURTI CHANDRA SEKHAR
ADVOCATE,Mangalagiri,
Guntur District-522503

నోటీసు
ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము, అమరావతి సివిల్ రివిజన్ పిటిషన్
CRP.No.1963/2022 I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017
(9వ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులో నమోదైనది)

Between:-
బొమ్మారెడ్డి వీర సుధీర్ రెడ్డి తండ్రి గుణేశ్వరరావు @ గుణేశ్వర రెడ్డి, వయసు 43సం౹౹లు, వ్యవసాయరం, డోర్‌నెం. 3-114, మున్సిపల్‌రోడ్, గోపాలపురం గ్రామం, గోపాలపురం మండలం, పశ్చిమగోదావరిజిల్లా. **...పిటిషనర్/పిటిషనర్**
I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017
మరియు
నల్లమిల్లి సుబ్బా రెడ్డి తండ్రి (లేటు) వెంకట రెడ్డి, వయసు 44సం౹౹లు, రియల్‌ఎస్టేట్ బిజినెస్, లార్వెన్ హైట్స్, ఫ్లాట్ నెం.502, గోపాలనగర్ పుంతరోడ్, నారాయణపురం, రాజమండ్రి, తూర్పుగోదావరిజిల్లా.
...రెస్పాండెంట్/రెస్పాండెంట్
I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017

పైన పేర్కొన్న పిటిషన్ పై తేది.01-12-2025న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రెస్పాండెంట్‌కు నోటీసు జారీ చేయటం జరిగింది. కేసు వింటున్న తేదీ **15-12-2025** గా నిర్ణయించబడింది. అందువల్ల **15-12-2025**న మీరు లేదా మీరు నియమించిన వకీలు గౌరవనీయ హైకోర్టు ముందు ఉదయం **10.30ని౹౹లకు** హాజరు కావాలి. హాజరు కాక పోతే మీపై ఎక్స్‌పార్టీ ఉత్తర్వులు జారీ చేయబడును.

ఇలపకుర్తి చంద్రశేఖర్
అడ్వకేట్, మంగళగిరి
గుంటూరు జిల్లా-522503

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
E.P.No.30/2024 in O.S.No.91/2018

Between:-
Pakalapati Venkata SeethaRama Chandra Subba Raju and another **...DHrs/Plaintiffs**
And
Kakarlapudi Chakradhara Raju & another **...JDrs/Defendants**

To.
JDr1. Kakarlapudi Chakradhara Raju S/o. SatyanarayanaRaju, D.No.70-2-122, R/o. Ramanayya peta, Kakinada.
JDr2. Kakarlapudi Meenakshi, W/o.Chakra dhara Raju , House Wife, D.No.70-2-122, R/o. Ramanayya peta, Kakinada.

పై నెంబరు అమలు గ్రంధములో 1వ మరియు 2వJDrs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారాUnder Order 21Rule 64 &66 Sale Noticeలు ఎన్నిసార్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.15-12-2025 సం౹౹రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం౹౹10.30ని౹౹లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై అమలు గ్రంధముమీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.Tatam Raju
G.Arjuna Babu
G.Srinivasa Rao
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9246692669

IN THE COURT OF THE 5th ADDL. CIVIL JUDGE JUNIOR DIVISION:KAKINADA.
O.S.1119/2024

Between:-
Palepu Perraju **...Plaintiff**
And
Kola Dhana Raju and another **...Defendants**

2nd Defendant
Oleti Siva Parvathi D/o Kola Bhaskara Rao Door No: 6-2, Meesala Chinnayya Peta, Elementary School Street, Turangi. Kakinada rural mandal.

In the above matter the 2''Defendant is evading to receive the suit summons from the Hon'ble court. The Hon'ble court was pleased to post the matter to **30-12-2025 at10.30.A.M.** to appearance before the Hon'ble court, and if she failed to appear before the Hon'ble Court either in person or through her council **on 30-12-2025 at10.30.** a.m. the Hon'ble Court will decide the matter in his absence.

(By order)
Be pleased to consider
G.V.R. SARMA.
Advocate,D.No.8-14-22,
Kakinada, Gandhi Nagar,
Cell: 9440118123.

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషినల్ జిల్లా జడ్జి వారికోర్టులో
A.S.S.R.No. 998/2018,
IA.No.1627/2025 in IA.No.824/2018

Between:-
నక్కా వీరన్న **...పిటిషనరు/అప్పిలెంటు**
మరియు
చవ్వాకుల గోవిందు(died) మరియు 25 అదర్స్
...రెస్పాండెంట్సు

21. చవ్వాకుల సత్తిరాజు తండ్రి సుందరరావు, వ్యవసాయం, డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
22. సానా గంగాభవాని భర్త సుబ్రహ్మణ్యం, డోరునెం.1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
23. తిరుమల శెట్టి సీత భర్త వీరబాబు C/o.చవ్వాకుల శ్రీనివాసులు,డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
25. భోగిరెడ్డి గనికమ్మ భర్త రాజా, C/o.చవ్వాకుల శ్రీనివాసులు,డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
26. పెమ్మనబోయిడి కాశమ్మ భర్త మల్లేశ్వర రావు, C/o.చవ్వాకుల శ్రీనివాసులు, డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
...21,22,23,25,26 రెస్పాండెంట్స్

పై నెంబరు Set aside abatement పిటిషన్‌లో 21,22,23,25,26 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినసూ అవి తీసుకొనక కోర్టు ప్రొసిడింగ్స్ తెల్సికూడా బుద్ధి పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు కోర్టులో **ది.10-12-2025** తేది ఉదయం **గం౹౹10.30ని౹౹లకు** హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిఎడల పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)
B.G.K.Law Chambers
బొగ్గవరపు గోకుల కృష్ణ
అడ్వకేట్, కాకినాడ
సెల్.7013694211

ప్రకటన

నాక్లయింట్ రాజమహేంద్రవరం, వెంకటేశ్వరనగర్ డోర్‌నెం.82-17-12/5, ఫ్లాట్ నెం.106,"ఎ"బ్లాక్ కాపురస్తుడు లేటు ఇమ్మంది బుల్లబ్బాయి గారి కుమార్డు ఇమ్మంది సత్యనారాయణ గారిచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీచేయడమైనది. ది.22-03-2003 సం౹౹ము తేదీన రిజిష్టర్డు దస్తావేజు నెం.1157/2003 రిజిష్టర్డు SRO రాజానగరం డిటిపి లేఅవుట్ ఫ్లాట్ నెం.76, శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్స్-2 డీలక్స్ ఫ్లాట్స్ రి.స.నెం.115/1, వెంకటాపురం, రాజానగరం(మం) కోగంటి విజయభారతి భర్త కోగంటి విశ్వేశ్వరరావు, జగ్గయ్యపేట కాపురస్తురాలి పేరుతో రిజిష్టర్డు అయిన దానిని కొనుగోలు చేయుచున్నారు. ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలోగా నాకుగాని, నాక్లయింటుకు గాని తెలియచేయండి తదుపరి క్లయిమ్‌లు, ఆక్షేపణలు చెల్లనేరవు

నాక్లయింటు సెల్‌నెం.**7386598499**
అల్లంకి రఘురామ్
అడ్వకేట్/నోటరీ
పెద్దవీధి,జాంపేట, రాజమహేంద్రవరం-3
సెల్.9247465589

పత్రికా ప్రకటన

కీ౹౹శే౹౹లు మోటూరి లక్ష్మీ తాయారమ్మ (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం, మెయిన్ రోడ్,D.No:3-13 కాపురస్తులు మోటూరి వీరాంజనేయులు,S/o తాతయ్య నాయుడు ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా తల్లి **మోటూరి లక్ష్మీ తాయారమ్మ** గారు ఉప్పలగుప్తం గ్రామంలో మా ఇంటి వద్ద **23-12-2023 సం.రం.లో** మరణించారు.వీరి మరణం ఉప్పలగుప్తం గ్రామ పంచాయితీ నందు నమోదు కాలేదు.ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు.మోటూరి వీరాంజనేయులు
S/o,తాతయ్య నాయుడు, D.No:3-13,
ఉప్పలగుప్తం గ్రామం, ఉప్పలగుప్తం మండలం.
సెల్.నెం.91826 95945

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDL DISTRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM.(FAMILY COURT)
M.V.O.P. No: 215/2022

Between:-
Uppada Narisinga Rao ----Petitioner
And:-
Dasari Sekhar & Others ----Respondents

To,
R-1: Dasari Sekhar, S/o Suryarao, aged about 46 years, Kapu by caste, Driver of crime vehicle i.e., Tourist Bus No.AP-27Y-7211, resident of Door No.62-5-37, Nunna Guppalavari Street, Jayaramaraopeta, Kakinada Town, East Godavari District.

Please take notice that the above matter stands posted on **10-12-2025** for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **10-12-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

K. SRINIVASA RAO
U. TIRUMALA RAO
ADVOCATES, SRIKAKULAM,

దావా సమను
మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) భీమవరం వారి కోర్టులో
O.S.No.91/2025

Between:
వాది : దావాల ముసలయ్య
మరియు
ప్రతివాది : బళ్ళా ఫిన్ని ప్రదీప్
బళ్ళా ఫిన్ని ప్రదీప్, తండ్రి: బళ్ళా రాజా విజయప్రసాద్, వయస్సు 41 సం౹౹లు, నివాసం : సఖినేటిపల్లి గ్రామం, సఖినేటిపల్లి మండలం డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ...ప్రతివాది

పై నెంబర్ దావాలో శ్రీకోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినసూ అవి అందుకొనిక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయు చున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు ఈ దావాను ది.01.12.2025 నుండి ది.08.01.2026కి వాయిదా వేసియున్నారు. సదరు దావాలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మీరు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని ది.08.01.2026 తేది ఉదయం గం.10.30 ని౹౹లకు పైకోర్టు వారి ఎదుట హాజరయ్యి మీకు గల అభ్యంతరములు తెలుపుకోనవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
మల్లుల శ్రీనివాసరావు, అడ్వకేట్,
భీమవరం భీమరం-534201, ప.గో.జిల్లా.
తేది.02.12.2025 సెల్: 9441170494